# తూతూ మంత్రంగా ఇళ్ల పట్టాల పంపిణీ

**నంద్యాల టెక్కె, జూన్ 08, ప్రభాతవార్త:** జగనన్న కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం తూతూ మంత్రంగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఆరోపించారు. జిల్లా అధ్యక్షుడు ఎ.సుబ్బరాయుడు అధ్యక్షతన గురువారం సీపీఐ కార్యాలయంలో జరిగిన వ్యకాస ఆఫీసు బేరర్ల సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖం, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వాలంటీర్లు, వార్డు కౌన్సిలర్ల బంధువులకు ఇళ్ల పట్టాలు అందజేసి అర్హులకు అనా య్యయం చేశారని అన్నారు. నిరుపేదలను గుర్తించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం విచారకరమని ఇప్పటికైనా అర్హులను గుర్తించి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అలాగే జాతీయ గ్రామీణ హామీ పథకం పనులు సక్రమంగా చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని జాబ్‌కార్డు ఉన్న కార్మికులకు ఉపాధి పనులు చూపించడం లేదని పేర్కొన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సు చేసిన విధగా భూములు లేని వారికి భూములు పంపిణీ చేయాలని కోరారు.




భూములను పేదవారికి పంచకపోతే ఏపీ వ్యకాస ఆధ్వర్యంలో ఆభూములలో జెండాలు పాతి భూపోరాటాలు నిర్వహించి పేదలకు పంచుతామని తెలిపారు. జులై ఆఖరి వారంలో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభల్లో వ్యవసాయ, కార్మిక సమస్యలను చర్చించి వాటిని పరిష్కరించేందుకు పోరాటాలు చేపడుతామని తెలిపారు. ఈసమావేశంలో వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, వ్యకాస నాయకులు టి.ప్రతాప్, మహేశ్వరమ్మ, యేసేబు, వరదరాజులు, విజయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర సమితి అధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమ్మేళనం

**కర్నూలు మున్సిపల్, జూన్ 8, ప్రభాతవార్త :** జూన్ 13,14,15 తేదిల్లో గుంటూరు జిల్లా నరసరావు పేటలో రాష్ట్రస్థాయి సమే మ్మళనం జరుగుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె జగన్నాథం తెలిపారు. సమ్మేళనానికి ఏ ఐ కె ఎస్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు రావుల వెంకయ్య, అతుల్‌కుమార్ అంజన్ హాజరవుతున్నారు. సమ్మేళనంలో రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకురావడానికి ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలు చర్చిస్తామన్నారు. జాతీయ ఉపాధి హామి పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేసే విషయం, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం కోసం చేపట్టాల్సిన ఉద్యమాలు చర్చిస్తాం, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల నివారణకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు, ధరల స్థిరీకరణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తగిన చొరవ చూపడం లేదు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ సమ్మేళనానికి 26 జిల్లాల నుంచి రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు హాజరవుతారన్నారు. ఇందులో వ్యవసాయంలో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొని రైతులకు తగిన సూచనలు ఇస్తారు. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా చేపట్టడానికి కొత్త వంగడాలు, బ్యాంకు రుణాలు నీటి పథకాలు వాటి వినియోగం తదితర విషయాలు చర్చించి రైతుల సమస్యలు పరిష్కారానికై తగిన పోరాటం రూపొందించుకుంటామని పేర్కొన్నారు.

# వడ్డెరల కార్పొరేషన్ డైరెక్టరును అరెస్టు చేయాలి

**– గిరిజనులను నమ్మించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇపి ప్స్తానని మోసం**

**నంద్యాల హాస్పటల్, జూన్ 8, ప్రభాతవార్త :** అమాయక గిరిజనులను నమ్మించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇపి ప్స్తానని వారి వద్ద వున్న సర్టిఫికెట్లను తీసుకొని మోసం చేశారని అతనిని వెంటనే అరెస్టు చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు గిరిజన రాష్ట్ర యువజన వర్కింగ్



ప్రసిడెంట్ ఎస్‌కె బాలనాయక్, నంద్యాల జిల్లా అధ్యక్షులు విజయ్‌నాయక్, ఆత్మకూరు మార్కెట్‌యార్డు డైరెక్టరు విక్రమసింహానాయక్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ గిరిజనురాలైన అంజలిబాయికి ఉద్యోగం ఇపి ప్స్తానని వారి వద్ద సర్టిఫికెట్ తీసుకొని ఆమె ఫోన్‌నంబరు తీసుకొని అసభ్యంగా మాట్లాడడం, మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని అరోపించారు. సర్టిఫికెట్లు ఇస్తానని పిలిపించి అంజలిబాయిని కొందరు తమ మిత్రులతో కలిసి వీరిపై కారంపొడి చల్లి కత్తులతో బెదిరించి హత్యయత్నం చేశారని అరోపించారు. వీరిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాలాజీ నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, ఎఐబిఎస్‌ఎస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవన కార్మికులకు ఇళ్ల పట్టాలు



**నంద్యాల క్రైం, జూన్ 8, ప్రభాతవార్త :** భవన కార్మికులకు ఇళ్ళ పట్టాలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాలలో భవననిర్మాణ కార్మికులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడం జరిగింది. దానిని ఆదర్శ కాలనీగా ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఇళ్ళస్థలాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇళ్ళపట్టాలు అందజేసేందుకు అప్పటి తెదేపా పాలకులతో కొంత అలస్యం జరిగినా అడ్డంకులు తొలిగాయని ఇచ్చిన హామి ప్రకారం మాట తప్పని మడమ తిప్పని నాయకుని బాటలో భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహాశీల్దార్ శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ జాకీర్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ సముద్ర దినోత్సవం

**బనగానపల్లె, జూన్8, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృక్షశాస్త్ర అధ్యాపకురాలు వసుంధర మాట్లాడుతూ సముద్రాలు మనిషి మనుగడ కొరకు ఎంతో ఉపయోగడపతాయని ఎన్నో జీవరాశులు సము ద్ర జలాల్లో ఉన్నాయని వాటిని



కాలుష్యం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పారు. అలాగే అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ వైజాగ్ దగ్గర ఉన్న అచ్యుతాపురం ఓడరేపు పరిసర ప్రాంతాలు కాలుష్యానికి గురవుతున్నాయని వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలియజేశారు. అదే విధంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ సముద్ర జలం వల్ల వ్యాపారాభివృద్ధి జరుగుతుందని సముద్రం ప్రపంచ జీవనాడి అని సముద్ర జలాన్ని కాలుష్యరహితంగా ఉంచాల్సిన బాధ్యత మనందరిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కుసుమేశ్వరి మరియు సౌమ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమరంలో అధ్యాపకులు కౌసల్యాదేవి, వహీదా, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఎమ్మిగనూరు జూన్ క్రైం, 08 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలోని కోర్టు రోడ్డులోని నివసిస్తున్న మిమిక్రి సత్య నారాయణ, భార్య సుజాతపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బ్రాహ్మణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్బంగా సంఘం నాయకులు సముద్రాల హనుమంతరావు, తాలూకా నాయకులు గురు రాఘవేంద్ర , మూర్తి స్వామి, హనుమంతరావు, ప్రసాద్, మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ గురువారం ప్రభుత్వ వైద్యశాల నందు బాధితురాలు సుజాతను పరామర్శించి శర్మ కుంటుబానికి న్యాయం జరిగే వరకు వారికి అండగా నిలుస్తామని హామి ఇచ్చారు. ఇదే విషయాని పట్టణ సిఐ దృష్టికి తీసుకోని వెళ్లగా కుంటుబ సభ్యుల ఫిర్యదు మేరకు కొండాపూర్ వహీద్, బార్య తెహరాపై కేసు



# రోడ్డు మరమత్తులు చేసుకోండి బస్సులు నడిపిస్తాం

**– ఆదోని డిపో మేనేజర్ రఫిక్**

**హొళగుంద, జూన్ 8, ప్రభాతవార్త :** హొళగుంద నుండి ధణాపురం వరకు రోడ్డు మరమత్తులు చేసుకుంటే బస్సులు నడిపిస్తామని ఆదోని డిపో మేనేజర్ రఫిక్ అన్నారు. గురువారం ఆదోని నుండి హొళగుందకు బస్సులో రూట్ సర్వే చేపట్టారు. అనంతరం వైసిపి నాయకులు, సింగిల్‌విండో ఛైర్మన్ మేలిగిరి మల్లికార్జున, ఎంపిటిసి మల్లికార్జున, తోక వెంకటేష్, కోఆప్షన్ మెంబర్ సాయిభేష్, సర్పంచ్ తనయుడు పంపాపతి, చికెన్ మాభాషా, నూరుల్లా, కన్నా, షేక్షావలి, ఎస్‌కె గిరి, వార్డు మెంబర్ హమీద్, కె



అబ్దుల్ రహిమాన్, సుబాన్‌లు డిపో మేనేజర్ రఫిక్‌తో సమావేశమయ్యారు. ఈ నెల 12వ తేదీ నుండి విద్యాసంస్థలు ప్రారంభమవుతాయని బస్సు సర్వీసులు పునరుద్దరించాలని నాయకులు డిపో మేనేజర్‌ను కోరారు. ఈ సందర్బంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ గత ఏడాది నుండి 55సీల్ టైర్లు పగిలాయని, బస్సు చాయిసీలు కట్ అవుతున్నాయన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఇటాచీతో గుంతలు పూడ్చి గ్రావెల్ వేయిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులు, మహిళలు, గర్బిణులు, వృద్దులకు బస్సులు లేకపోవడంతో కష్టంగా మారిందని తెలిపారు. రహదారి మరమత్తులు త్వరలో పూర్తి చేస్తామని తిరిగి బస్సులు ప్రారంభించాలని కోరారు. రెండ్రోజుల్లో రోడ్డు మరమత్తులు చేస్తే మరొక సారి రూట్‌మ్యాప్‌కు వచ్చి జిల్లా అధికారులకు తెలిపి బస్సు పున:ప్రారంభించేలా చేస్తానని డిపో మేనేజర్ హామీ ఇచ్చారు.

# నూతన ఎంపీడీఓకు స్వాగతం పలికిన ఉద్యోగులు

**కౌతాళం, జూన్08, ప్రభాతవార్త ;** కౌతాళం మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజుకు ఉపాధిహామీ సంఘం ఉద్యోగులు, ఏపీఓ జుబేర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ ఎంపీడీఓ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్ పాల్‌దినకర్, స్కూల్ ఛైర్మన్ వడ్డె రామన్న, గ్రామాల సర్పంచులు స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, దుశ్శాలువాలతో సన్మానించారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశరు.



# బదిలీ అయిన ఎంపీడీఓకు వీడ్కోలు

**కౌతాళం, జూన్08, ప్రభాతవార్త ;** కౌతాళం మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేస్తూ పదోన్నతిపై కడపజిల్లా పెండ్లిమరి మండలానికి వెళ్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్యోగులు సన్మానించి వీడ్కోలు పలికారు. ఆయన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసే ప్రతి ఉద్యోగికి ప్రజల నుంచి గుర్తింపు ఉంటుందని ఆయన చెప్పారు. ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని తెలిపారు.



# మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తా ; నూతన ఎంపీడీఓ

**కౌతాళం, జూన్08, ప్రభాతవార్త ;** మండలంలో నెలకొన్న సమస్యలు, మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన ఎంపీడీఓ జి.బి.సుబ్బరాజు పేర్కొన్నరు. ఈ మేరకు గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు. తాను కొలిమిగుండ్ల నుంచి బదిలీపై ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటు నేరుగా తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. మధ్య దళారులను నమ్మి మోసపోరాదని సూచించారు. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు.



# భూకబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**– తహాశీల్దార్ విష్ణుప్రసాద్**

**పత్తికొండ, జూన్ 8, ప్రభాతవార్త :** మండలంలో ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే అట్టివారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహాశీల్దార్ విష్ణుప్రసాద్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఆదోని రోడ్డులో ఉన్న పుష్ప ఆసుపత్రి బ్యాసైడ్ 95సర్వేనంబర్‌లో కబ్జాకు గురైన స్థలాన్ని జెసిబితో పడగొట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణం చుట్టూ వాగులు, వంకలు, కొండ పరంపోగు భూములను కొంతమంది కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడితే చర్యలు



తప్పవన్నారు. రెవెన్యూ సిబ్బంది భూముల సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎక్కడ అన్యాక్రాంత జరిగినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వాగులు, వంకలు, కొండలు, గుట్టలు కబ్జాకు గురైతే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, మైనింగ్ డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం చేసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

# నాణ్యతతో పనులు చేయాలి

**ఆదోని రూరల్, జూన్ 8, ప్రభాతవార్త :** ప్రభుత్వ భవన నిర్మాణాలను నాడు-నేడు పనులను నాణ్యతతో నిర్మించాలని స్పెషల్ అధికారి సుబ్రమణ్యం అన్నారు. గురువారం మండలంలోని అరెకల్, నాగలాపురం గ్రామాల్లో జగనన్న లేఔట్ కాలనీలను, అంగన్‌వాడి కేంద్రాలు, సచివాలయాలను పరిశీలించారు. ప్రభుత్వం అధికారులపై ఉంచిన నమ్మకంతో లక్ష్యాలను అధిగమించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ భవనాలను, జగనన్న లేఔట్స్ కాలనీలలో ఇంటి నిర్మాణాలను నాణ్యతతో కూడిన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాలను పరిశీలించి



సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎంపిడిఓ గీతావాణి సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. వివిధ శాఖ అధికారులను నెలకొన్న సమస్యలపై సుదీర్ఘంగా ఆయన చర్చించారు. ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించేందుకు మండల స్థాయి అధికారుల పాత్ర ఎంతగానో అవసరమన్నారు. ఈ కార ్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ చంద్రశేఖర్, హౌసింగ్ డిఈ, పంచాయతీ రాజ్ ఏఈ, ఏఈ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఢీ15 విజేత మధుకృష్ణను అభినందించిన వైసీపీ యువనాయకుడు కాటసాని ఓబుళరెడ్డి

**బనగానపల్లె, జూన్8, ప్రభాతవార్త:** పట్టణంలోని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఢీ-15 ఎస్9 డ్యాన్స్ విజేత మధుకృష్ణకు బనగానపల్లె నియోజక వర్గం వైఎస్సార్ పార్టీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి శాలువకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాటసాని ఓబుళరెడ్డి



మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలోని హీరో షోరూమ్ ఎదురుగా గల వన్ వే డ్యాన్స్ స్టూడియోలో గత నాలుగు సంవత్సరాల నుండి అనిల్ మాస్టర్ ఆధ్వర్యంలో మధుకృష్ణ శిక్షణ పొందడం జరిగిందని చెప్పారు. గత ఆరునెలల క్రితం ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించే మల్లెమాల కార్యక్రమం ద్వారా ఢీ-15 డ్యాన్స్ పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అక్కడ మాస్టర్ సోమేష్ గారి ఆధ్వర్యంలో ఢీ 15పోటీల్లో పాల్గొనడం జరిగిందని అందులో 15 టీమ్‌లు పాల్గొనడం జరిగిందని మే నెల చివరి వారంలో 15 టీమ్‌లను వెనక్కినెట్టి ఢీ-15 ఎస్9 విజేతగా మధుకృష్ణ గెలుపొందడం జరిగిందని చెప్పారు. ఢీ-15 పోటీల్లో విజేతగా నిలబడి మన బనగానపల్లె నియోజకవర్గాన్ని ఒకస్థాయికి తీసుకువెళ్లిన మధుకృష్ణకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, యువనాయకుడు కాటసాని ఓబుళరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమరంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు అత్తార్ జాహీద్ హుస్సేన్, అంబటి రవిరెడ్డి, పాపిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మేకల గణేష్‌కుమార్‌రెడ్డి, చంద్రమౌళీ, కటికవానికుంట మోహన్‌రెడ్డి, మధు, జంబులయ్య, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పరుగుపందెం పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

**కౌతాళం, జూన్08, ప్రభాతవార్త ;** మండలంలోని తిప్పలదొడ్డి గ్రామంలో ఏరువాక పండగ సందర్భంగా పరుగుపందెం పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులను ప్రదానం చేశారు. మొదటగా కాకమ్మ బసప్ప సర్పంచ్ మల్లయ్య కుమారుడు తిప్పలదొడ్డి పరుగుపందెంలో విజేతకు స్టూడెంట్స్ యూత్ తరపున 5 తులాల కడియం బహూకరించి సన్మానించారు.



# మహిళల్లో నైపుణ్యత పెంపొందించాలి

**మంత్రాలయం, జూన్ 8, ప్రభాతవార్త:** పొదుపు మహిళల్లో నైపుణ్యత పెంపొందించి ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా తయారు చేయాలని ట్రైనర్ స్ ఆఫ్ ట్రైనర్‌ఏపిఎం జయశ్రీ అన్నారు. గురువారం స్థానిక వైకెపి కార్యలయంలో విజన్ బిల్డింగ్ రెండో విడత శిక్షణా తరగతులలో భాగంగా మూడో రోజు అవాగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ స ందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటూ చేపట్టవలసిన ప్రజెక్టులు, ప్రొడక్షన్, ఉత్పత్తి, వ్యాపార మెళకువలు నేర్చుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు, ఎమ్మిగనూరు, కోసిగి, హాలహర్వి, చిప్పగిరి, ఆదోని, మద్దికెర, కర్నూలు మండలాల ఏపిఎంలు పుష్పవతి, శ్రీనివాసులు, సత్యమ్మ, శివయ్య, నాగార్జున. జనార్దన్, సూర్యప్రకాష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్08, ప్రభాతవార్త :** లోక కలా ్యణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. కాగా దేవస్థానసేవగా (సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయసా ్వమివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే ్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స ్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది. ఆలయ ప్రాంగణం లోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి



దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

# పెండేకల్ ఆర్ఎస్ హైస్కూల్ హెచ్ఎంగా నరేంద్ర

**తుగ్గలి, జూన్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ హైస్కూల్ హెచ్ఎంగా నరేంద్ర పదోన్నతి పొంది గురువారం తన భాద్యతలను స్వీకరించారు. అతడు ఆస్పరి హైస్కూల్‌లో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పెండేకల్లు ఆర్ఎస్ హైస్కూల్‌కు రావడం జరిగిందన్నారు. ఇక్కడ పనిచేస్తున్న హెచ్ఎం మైకేల్ క్రిష్ణగిరి మండలం కోయిలకొండ హైస్కూల్‌కు బదిలీ కావడం జరిగిందని తెలిపారు. దీంతో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ఎం నరేంద్రకు బదిలీపై వెళ్తున్న మైకేల్‌ను పూలమాలతో సన్మానించి సత్కరించారు.



# ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న అవినీతి అధికారులు



**ఆదోని రూరల్, జూన్ 8, ప్రభాతవార్త :** ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న అవినీతి అధికారి ఆదోని డిప్యూటీ డిఈఓను విధుల నుండి తొలగించాలని డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున, పిడిఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్, ఆర్‌పిఎస్ఎఫ్ బాలులు డిమాండ్ చేశారు. గురువారం పిఎస్ఎఫ్, పిడిఎస్ఓ, ఆర్‌పిఎస్ఎఫ్ ఆద్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో అడ్మిషన్ బ్లాక్ దగ్గర విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో అవినీతి పాఠం రూ.75వేల పైన తీసుకుంటూ దొరికిన ముగ్గురు అధికారులు అందులో ఆదోని డిప్యూటీ డిఈఓను వెంటనే విధుల నుండి తొలగించాలన్నారు. ఆదోనిలో డిప్యూటీ డిఈఓ విద్యాసంస్థల్లో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో వినతిపత్రాలు అందచేసినా ఏమాత్రం పట్టించుకోకుండ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలికారన్నారు. మొన్న అవినీతి నిరోధక చట్టం అధికారులు దాడులకు దిగితే డిప్యూటీ డిఈఓ సుకుమార్ రూ.1లక్ష50వేలు డిమాండ్ చేస్తూ రూ.1లక్ష25వేలకు ఒప్పందం చేసుకుని విద్యావ్యవస్థను పూర్తిగా తప్పుదారి పట్టించాడన్నారు. అలాంటి అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్, డివిజన్ ఉపాధ్యక్షుడు చిన్న, పిఎస్ఎఫ్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రాలు కాలుష్యం



**నంద్యాల విద్య, జూన్ 08, ప్రభాతవార్త:** ప్లాస్టిక్ వ్యర్థాలతో, వ్యర్థ పదార్థాలతో మహాసముద్రాలు కాలుష్యం అవుతున్నాయని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి పేరొన్నారు. ప్రపంచ మహాసముద్ర దినోత్సవంను పురస్కరించుకుని గురువారం శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. డా.రామకృష్ణారెడ్డి, డా.జి.రవికృష్ణలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. భూగ్రహంపై భూమి 29శాతం మాత్రమే ఉందని మిగిలినదంతా సముద్రపు నీరే అని జీవరాశులన్నీ ప్రత్యక్షంగా, పరోక్షంగా సముద్రాలపైనే ఆధారపడి ఉన్నాయన్నారు. సముద్రంలో వ్యర్థాలు అధికంగా వేయడం వల్ల కలుషితమవుతున్నాయని దీంతో సముద్రంలో ఉండే జీవరాశులు మరణిస్తున్నాయని దీంతో భవిష్యత్తులో జీవరాశులు కనుమరుగవుతాయని వాతావరణంలో మార్పులు జరిగి రుతువులు సమయానికి రావడం లేదన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఎంత తక్కువగా వాడితే అంత మంచిది అని వాటిస్థానంలో పేపరు బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్, గాజు, స్టీల్, కాపర్ బాటిల్స్ వాడాలన్నారు. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

## కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా బి వై రామయ్య



**కర్నూలు మున్సిపల్, జూన్ 8, ప్రభాతవార్త :** అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ మేయర్స్ (ఎఐసిఎం) కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా నగర మేయర్ బి వై రామయ్య నియమితులయ్యారు. ఈమేరకు ఎఐసిఎం కార్యదర్శి మనోజ్ గుప్తా గురువారం నియామక పత్రం రామయ్యకు పంపారు. సంస్థ పట్ల విధేయత, అంకితభావం, నిబద్ధతతో పాటు అద్భుతమైన పనితీరు, నాయకత్వ లక్షణాలను గుర్తించి ఏఐసిఎం చైర్మన్ మాధురీ అతుల్ పటేల్ ఈ నియామకాన్ని చేపట్టినట్లు కార్యదర్శి గుప్తా పేర్కొన్నారు. బి వై రామయ్య రెండేళ్ళపాటు సభ్యుడిగా కొనసాగుతారని తెలిపారు. సంస్థ అభివృద్ధికి నిబద్ధతతో మరింతగా కృషిచేస్తారని ఆశిస్తున్నట్లు అతుల్ పటేల్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన చైర్మన్, కార్యదర్శి, ఇతర సభ్యులకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. 1958 నుంచి 1968 వరకు అధికారికంగా ఏఐసిఎం సాగినప్పుడు తొలి సమావేశం ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లోనే జరిగినప్పటికి తెలుగు రాష్ట్రాల్లో అనేక మేయర్లకు సభ్యత్వం ఉన్నప్పటికి 25 మంది సభ్యులు ఉండే కమిటీ ఇప్పటి వరకు తెలుగువారికి ప్రాతినిధ్యం లేదు, 62 ఏళ్ళ చరిత్ర కల ఏఐసిఎంలో తొలిసారి తెలుగు వారి ప్రాతినిధ్యం కల్పించడం విశేషం. ఈసంస్థ సర్వసభ్య సమావేశాలకు రాష్ట్ర గవర్నర్లు, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు హాజరవుతుంటారన్నారు. 1968లో ఢిల్లీలో ఏఐసిఎంగా నమోదై, ఇప్పటికి వివిధ రాష్ట్రాల్లో 33 సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు.

## నేటితో ముగిసిన పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

**నంద్యాల విద్య, జూన్ 8, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పదవతరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రెగ్యులర్‌గా సోషల్‌పరీక్షతో పూర్తి అవుతుంది. గురువారం నాడు సోషల్ పరీక్ష ప్రశాంగా ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖాదికారి మ రెడ్డి అనురాధ తెలిపారు. నంద్యాల జిల్లాలో 47 పరీక్షా కేంద్రాల్లో 3658 మంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకోగా 2861 మంది విద్యార్థులు శాతం 78.20 పరీక్షకు హాజరయ్యారు. 797 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డిఇఒ ఒక పరీక్ష కేంద్రాన్ని జిల్లా వ్యాప్తంగా మూడు ఫ్లయింగ్‌స్క్వాడ్ టీమ్‌లు 10పరీక్ష కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు 3 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జూన్ 9న కాంపోజిట్ కోర్సు ఓఎస్ఎస్‌సి మెయిన్ ల్యాంగేజ్ పేపర్-1, జూన్ 10న ఓఎస్ఎస్ మెయిన్ ల్యాంగేజ్ పేపర్-2 పరీక్షలు కొద్ది మంది విద్యార్థులతో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

## శ్రీశైలందేవస్థానం నూతన ఈఈగా బాధ్యతల స్వీకరణ



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్ 8, ప్రభాతవార్త :** శ్రీశైలందేవస్థానం నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా గురువారంనాడు మురళీధర్‌రెడ్డి భాధ్యతలను స్వీకరించారు. ఈయన శ్రీకాళహస్తి ఆలయంలో పనిచేస్తు ఈఈ గా పదోన్నతి రావడం తో శ్రీశైలం దేవస్థానంకు బదిలీపై వచ్చారు. భాద్యతలు స్వీకరించిన ఈఈ తమ సిబ్బందితో అయా విషాయాలను అడిగితెలుసుకున్నారు. అదే విధంగా శ్రీశైలందేవస్థానంలో డిఈఈగా పనిచేసిన నరసింహారెడ్డికి ఈఈగా పదోన్నతి రావడంతో ఆయనఅన్నవరం దేవస్థానం బదిలీపై వెళ్లారు.

## అదుపుతప్పి మోరీలోకి దూకిన మోటర్ సైకిల్

**- ఇద్దరికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం**



**చాగలమర్రి, జూన్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దబోధనం సమీపంలో ఉన్న మోరీలో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి మోరీలోకి దూసుకు వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు పెద్దబోధనంకు చెందిన సంతోష్‌కు తీవ్ర రక్తగాయాలు కాగా అతడి అమ్మకు పాక్షికంగా దెబ్బలు తగిలినట్లు తెలిపారు. సంతోష్ గురువారం ఆళ్లగడ్డ నుండి అమ్మతోపాటు ఇంటికి వస్తుండగా సమీపంలోని మోరీలో అదుపుతప్పి పడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా గ్రామస్తులు ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి కొడుకు పరిస్థితి విషమంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**చాగలమర్రి, జూన్8, ప్రభాతవార్త:** మండలంలోని మద్దురు మెట్ట సమీపంలోని 50వ జాతీయ రహదారి పై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న 240 బస్తాల రేషన్ బియ్యంతో ఉన్న లారీని గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంద్యాల జిల్లా వెలుగోడు నుండి కడప జిల్లా మైదుకూరుకు ఏపీ 21 డబ్ల్యూ 2467 నంబర్ గల లారీలో దాదాపు 240 బస్తాల రేషన్ బియ్యం తరలిస్తున్నరన్నా సమాచారం అందుకున్న విజిలెన్స్ సీఐ నాగరాజు యాదవ్, ఎస్ఐలు హనుమంతయ్యలు మద్దురు మెట్ట సమీపంలో దాడులు నిర్వహించి లారీని స్వాధీనం చేసుకున్నారు. లారీ డ్రైవర్ భాస్కర్‌ను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రేషన్ అక్రమ రవాణాకు కారణమైన నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సప్లయ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూమా వారసులకు తెలుగు దేశం రెండు టికెట్లు పదిలమటా?



**నంద్యాల, ఆళ్లగడ్డల్లో భూమా వారసులకే సైకిల్**

**నంద్యాల్లో నాల్గు స్థంబాలాటకు స్వస్తి ?**



**నంద్యాల, జూన్ 8, ప్రభాతవార్తప్రతినిధి :** రాజకీయ పార్టీలో ఎప్పుడు ఒకే ఉండవు. ఒకసారి చిరుబి రుమంటాయి తర్వాత అన్ని సర్దుకు పోతాయి. అలాగే గెలిచేగుర్రాలకే పార్టీ టికెట్లు అంటు అన్ని పార్టీ ఇటీవల తెగా రెచ్చి పోయి ప్రచారము చేసుకున్నాయి. అలాగే ఒక కుటుంబములో రెండు మూడు టికెట్లు ఇవ్వమని తెగేసి చెప్పాయి. అలాంటి సీను నంద్యాల జిల్లాలో తెలుగు దేశం పార్టీలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా తెలుగు దేశంలో పార్టీ ముఖ్యంగా నంద్యాల .అళ్లగడ్డ టికెట్లపై పెద్ద దుమారము రేగుతుంది భూమా నాగిరెడ్డి మరణాంతము కుటుంబములో వివాదాలు అదికము కావడముతో అన్నదమ్ముల పిల్లలు ఎవరి దారి వారు చూసుకున్నారు. ముఖ్యంగా అళ్లగడ్డలోల భూమా కిశోరురెడ్డి తన దారి తాను వెత్తుకుని బిజేపిలో కొనసాగుతున్నారు. అలాగే నాగిరెడ్డి మరణము తర్వాత 2019 కి ముందు జరిగిన బై ఎన్నికల్లో భూమా వారసుడు అంటు భూమా బ్రమ్మనందరెడ్డి టికెట్లు ఇచ్చి అందరు కలిసి విజయం చేకూర్చారు. అనంతరము 2019లో జరిగిన ఎన్నికల్లో తిరిగి నంద్యాల టిడిపి అభ్యర్థిగా అయనకు అవకాశముకల్పించారు. దీనితో అయన ఓటమి చెందారు అలాగేఅళ్లగడ్డంలోవైసిపి నుండి పోటీ చేసిన తర్వాత విజయం సాదించిన అఖిలప్రియ అమె తండ్రి ఇద్దరు కలిసి తెలుగు దేశం తీర్థము పుచ్చుకున్నారు. అనంతరము నాగిరెడ్డి అకాలం మరణము చెందారు దీనితో అయన స్థానములో అఖిలప్రియకు మంత్రి పదవి కట్టబెట్టారు అనంతరము జరిగిన ఎన్నికల్లో అమె ఓటమి చెందారు. దీనితో భూమా కుటుంబములో అన్న చెల్లెల మద్య మనస్పర్దలు అదికము అయ్యాయి. ఇలాంటి తరుణంలో ఒక భూమా వివాదములో అఖిలప్రియ ఇరుక్కుంది. అవిషయంలో పెద్ద దుమారము రేగింది. అనంతరము జరిగిన పరిమానిల దృశ్య పార్టీకి అమెకు కొంత గ్యాప్ వచ్చినట్లు ప్రచారము సాగింది. ఇలాంటి తరుణంలో అమె నంద్యాలలో కూడా తిష్ట వేశారు నంద్యాల టికెట్లు తన సోదరుడు భూమా విఖ్యాత్‌కు ఇవ్వాలని కోరుతూ అక్కడ పాగా వేశారు దీనితో భూమా బ్రహ్మనందరెడ్డికూడా అఖిలప్రియ పై కస్సు బుస్ అన్నట్లు తెలిసింది. నంద్యాల ప్రత్యేకంగ కార్యాలయం ఏర్పాటు చేసి అదికార పార్టీపై విమర్శలు సందించారు. ఇలాంటి తరుణంలో అదిష్టానము అఖిలప్రియపై కసు బుస్ అన్నట్లు సమాచారము ఈతరుణంలో లోకేస్ చేపట్టిన యువగళం యాత్రలో అఖిలప్రియ చాలా చురుగ్గా పాల్గొనము జరిగింది. దీనితో అమెకు పార్టీ అదిష్టానము 100 మార్కులు వేసినట్లు సమాచారము. ఇలాంటి తరుణంలో నంద్యాల మండలంలోని కొత్తపల్లెలో జరిగిన యువగళము యాత్రో ఎవి సుబ్బారెడ్డి దాడి జరిగింది. దీనితో అఖిలప్రియ తిరిగి వార్తలోకి ఎక్కారుఈ విషయంలో అమెపై కేసు నమోదు చేసి జైలుకు పంపారు. అయితే 10 రోజులకు బైయిల్ రావడము జరిగింది. ఇలాంటి తరుణంలో రాజమంత్రిలో మహానాడు కార్యక్రమం చేపట్టారు అందులో అఖిలప్రియ చాలా ఘాటుగా అదికార పార్టీపై విమర్శలు సందించారు. ఇటీవల తెలుగు దేశం పార్టీ 2024 ఎన్నికలకు మందుగనే అభ్యర్తులను ప్రకటిస్తామని చెప్పారు. దీనితో అనంతపురము, కర్నూలు, నంద్యాల కోస్తాజిల్లాలో కొందరి పేర్లను అదిష్టానము ప్రకటించినట్లు సోషియల్ మీడియలో హాల్‌చెల్ చేస్తున్నాయి. ఇందులో బాగంగా కర్నూలు జిల్లాలో అలూరులో కోట్లసుజాతమ్మ, పేరు, అలాగే నంద్యాల జిల్లాలో భూమా వారుసులైన భూమా. అఖిలప్రియకు అళ్లగడ్డ టికెట్లు, అలాగే అమె సోదరుడు భూమా బ్రహ్మానందరెడ్డికి నంద్యాల టికెట్లు పదిలము చేస్తు అదిష్టానము నిర్ణయం తీసుకున్నట్లు ప్రసారా మాద్యమాల్లో హాల్ చెల్ చేసున్నాయి. ఈ సోషియల్ మీడి కల్పితము అంటు కొందరు కాదు నిజముగనే అదిష్టానము భూమా వారసులకు రెండు టికెట్లు కేటాయించింది అంటున్నారు. అలాగే అళ్లగడ్లలో 2019కి ముందు తెలుగు దేశం ఉన్న ఇరిగెలరాంపుల్లారెడ్డిని కూడా తెలుగు దేశం పార్టీ తిరిగి పార్టీలోకి అహ్వానిస్తునట్లు కూడా సోషియల్ మీడియాలు ప్రచారము చేస్తున్నాయి అలాగే ఇటీవల నంద్యాల తెలుగు దేశంలో నాల్గు స్థంబాలాట అనే శీర్శికకు స్పందించిన అదిష్టానము ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారము. మొత్తం మీద అఖిలప్రియ అనుకున్నది సాదించారనే కొందరు ప్రసంశలు కురినిస్తుండగా మరికొందరు అది అంతా ఒట్టిదు అంటు కొట్టి పారేస్తున్నారు. అరు మసాలు అగితే దీనికి సమాదానము దొరుకుంది, అంతవరకు వేచిచూద్దాం?

## దళిత కాలనీలో పర్యటించిన డిఎస్పి

**-దాడి జరిగిన తీరును తెలుసుకున్న డిఎస్పి**

**-ధ్వంసం అయిన దుకాణం పరిశీలన**



**రచ్చుమర్రి(మంత్రాలయం), జూన్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఏరువాక పౌర్ణమి పర్వదినం సందర్భంగా గ్రామానికి చెందిన వాల్మీకులు దళితులపై దాడిచేసిన ఎసంఘటన పాఠకులకు తెలిసిందే. ఇందులో భాగంగా జిల్లా ఎస్‌పి ఎస్‌సి, ఎస్‌టి కేసును విచారించే నిమిత్తం ప్రత్యేక విచారణాధికారిగా ఆదోని డిఎస్‌పి శివ నారాయణ స్వామిని నియమించింది. గరువారం డిఎస్‌పి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో పర్యటించారు. దాడి జరిగిన తీరును దళితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దళితులకు చెందిన దుకాణం ధ్వంసం అయ్యిందిని తెలుసుకొని దుకాణాన్ని పరిశీలించారు. దళితులకు తప్పకుండా న్యాయం చేస్తామని డిఎస్‌పి హామీ ఇచ్చారు.

## రూ.3.90కోట్లతో పున:నిర్మాణ ఆలయాన్ని ప్రారంభించిన ఆర్ధికశాఖ మంత్రి బుగ్గన







**బేతంచెర్ల, జూన్8, ప్రభాతవార్త:** ఎర్రమల్ల కొండల్లోని మద్దిలేరువాగు సేలయేరు సవడుల నడుమ ప్రకృతి సౌందర్యాల నడుమ కొలువైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి సంవత్సరానికి పున:దర్శనం ఇవ్వడంతో భక్తులు పులకరించిపోయారు. గురువారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు రూ.3.90కోట్లతో పున:నిర్మాణమైన మద్దిలేటిస్వామి ఆలయాన్ని ప్రారంభించారు. అలాగే ఆలయానికి ప్రత్యేక అలంకరణ మకుటంగా నిలవనున్న శ్రీచక్రారంలో నిర్మించనున్న మహాప్రాకారం, మహామండపం నిర్మాణానికై రూ.12.70కోట్ల నిధుల పనులకు వారు భూమిపూజ చేశారు. ముందుగా వేదపండితులు రాజేష్‌గురు బృందంతో స్వామివారి పున:ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆర్థికశాఖ మంత్రితోపాటు పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. అనంతరం ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డిలతోపాటు ప్రముఖులకు వేదపండితులు తీర్థప్రసాదాలను, స్వామివారి జ్ఞాపికలను అందజేసి వేద ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది. వేదపండితులు జ్వాల చక్రవర్తి, కళ్యాణ చక్రవర్తి, ప్రధాన అర్చకులు మద్దిలేటిస్వామి, ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడు, ఈవో పాం డు రంగారెడ్డి, బాబుల్‌రెడ్డి, మునీశ్వరరెడ్డి, దిలీప్ చక్రవర్తి, దినేష్ గౌడ్, డోన్ ఎంపిపి శ్రీరాములు, ఆలయ మాజీ చైర్మన్లు నాగేశ్వరరెడ్డి, సిహెచ్ లక్ష్మిరెడ్డి, జెడ్పీటీసీ శివలక్ష్మి, ధర్మకర్తలమండలి సభ్యులు, సంఖ్యలో భక్తులు, అధికారులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం శాశ్వత భవన నిర్మాణం కొరకు భూమి పూజ



**ఆళ్లగడ్డ, జూన్ 8, ప్రభాతవార్త :** ఆళ్లగడ్డ పట్టణంలో ఎంవి నగర్ సమీపంలోని జాతీయ రహదారి దగ్గరలో అనాధ ఆ శ్రమ భవననిర్మాణానికి గురువారం భూమిపూజ జరిగింది. కార్యక్రమానికి తాలూక బిజెపి ఇంచార్జి భూమా కిశోర్‌రెడ్డి, రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గత 12 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న స్ఫూర్తి మదర్‌హోం అనాధశ్రమానికి భవనం లేకపోవడంతో ఫౌండర్ నాగేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో భవన నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. అతి చిన్న వసులోనే నాగేశ్వర్‌రెడ్డి పట్టణంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన స్ఫూర్తి మదర్‌హోం ఎంతో అభివృద్ధి చెందిందని ఎంతో మంది అనాధ పిల్లలకు అశ్రయం ఇచ్చిన నాగేశ్వర్‌రెడి మంచి మనసును అభినందిస్తున్నట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాల అనాధ పిల్లలకు నాగేశ్వర్‌రెడ్డి చేస్తున్న సేవలను వారు కొనియాడారు. సేవలలో దాతలు కూడ విరివిగా పాల్గొని ఆయనకు చేయూత అందించాలన్నారు. అనాధ ఆశ్రమ నిర్మాణానికి తమవంతు సహాకారం అందిస్తామన్నారు. అనంతరం మరికొంతమంది అతిధులు మాట్లాడుతూ నాగేశ్వర్‌రెడ్డి తన స్నేహితుడి చివరి కోరిక మేరకు అనాధశ్రమాన్ని నడుపుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బివి రామిరెడ్డి, న్యాయవాది సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అహోబిల లక్ష్మీనరిసింహాస్వామి దర్శనార్థం వచ్చిన ఇరిగేల సోదరులు



**ఆళ్లగడ్డ, జూన్ 8, ప్రభాతవార్త :** ఆళ్లగడ్డ ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల లక్ష్మీనరసింహస్వామిని గురువారం ఇరిగేల సోదరులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వైకాపా సీనియర్ నాయకులు ఇరిగేల రాంపుల్లారెడ్డి, ఇరిగేల సూర్యనారాయణరెడ్డి, ఎస్ లింగందిన్నె సర్పంచ్ ఇరిగేల విశ్వనాధం రెడ్డి, ఇరిగేల ప్రతాపరెడ్డి తదితరులు దిగువ అహోబిలంలోని ఆలయంలో లక్ష్మీనరసింహాస్వామిని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరి వెంట ఇరిగేల సుధాకర్‌రెడ్డి, ఇరిగేల దస్తగిరిరెడ్డి, రాంపల్లి రామకృష్ణ, మౌలాలి, పెద్ద బాలయ్య, మిద్దె రాంపుల్లయ్య, అంజి తదిరులు పాల్గొన్నారు. వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వివాహిత మహిళపై దాడి చేసిన కేసులో ఇద్దరికి జైలుశిక్ష




**కౌతాళం, జూన్08, ప్రభాతవార్త ;** మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన వడ్డే చంద్రకళ (వైఫ్ ఆఫ్ నీలకంఠ) అనే వివాహిత మహిళను అదే గ్రామానికి చెందిన బడిగేరి చిన్నమారెప్ప, బుక్క మారెన్నలు దాడి చేసి గాయపరిచిన కేసులో జైలు శిక్ష పడినట్లు గురువారం కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆదోని 2వ అదనపు జేఎఫ్‌సీఎం జడ్జి వి.వి.ఎన్. వెంకటలక్ష్మి సదరు ముద్దాయిలకు ఒకటిన్నర సంవత్సరం జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చిందన్నారు. 19-01-2020వ తేదీన ఫిర్యాది వడ్డే చంద్రకళ ఇంటి ముందర జుట్టుపట్టుకొని, చీర లాగి అవమాన పరిచి చేతులతో కాళ్లతో కొట్టి మూగగాయాలు కలిగించారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ కేసును కోర్టుకు వేయగా, సదరు కేసులోని సాక్షులను కోర్టులో హాజరుపరచగా ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ భాస్కరరావు కేసును వాదించగా జడ్జి వి.వి.ఎన్.వెంకటలక్ష్మి సాక్ష్యాలను పరిశీలించగా నేరం రుజువైనందున వారికి ఒక్కొక్కరికి ఒకటిన్నర సంవత్సరం జైలుశిక్ష, రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు చెప్పారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలు, అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

## రచ్చుమర్రిలో కుల కార్చిచ్చును ఆర్పండి

**- దళితులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి**

**- కెవిపిఎస్ ఆధ్వర్యంలో 4 కి.మీ నిరసన యాత్ర**



**రచ్చుమర్రి(మంత్రాలయం), జూన్ 8, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో అహంకారులు రగిల్చిన కుల కార్చిచ్చును వెంటనే ఆర్పాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఆనంద్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం అడిగిన దళితులపై దాడిచేసిన వారినందరినీ వెంటనే అరెస్టు చేయాలని కోరారు. అనంతరం దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దాడికి గురయిన బాధితులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రచ్చుమర్రి గ్రామంనుండి మాధవరం గ్రామం వరకు సుమారు 4 కి.మీ నిరసన పాదయాత్ర చేపట్టారు. నిరసనగా మాధవరం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని అరగంట పాటు రాస్తారోకో చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సిఐ శ్రీనివాసులకు అందజేశారు. గ్రామంలో దళితులు పెట్టుకున్న దుకాణాంపై దాడిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ కుల అహంకారంతో దళితులపై దాడికి వెళ్ళడం చాలా దారుణమన్నారు. ఇంత జరుగుతున్నా దళితులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయకుండా, దళితులపై కౌంటర్ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా దాడిచేసిన వారినందరినీ అరెస్టు చేసి. దళితులపై నమోదయిన కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, ఎంఆర్‌పిఎస్ నాయకులు నాగేష్, చిక్కం జానయ్య, టిఎం రమేష్, అమరేష్, ఎన్‌జి కృష్ణ, సిఐటియు నాయకులు రాముడు, మహిళా నాయకురాలు విజయమ్మ, సురేష్, కరుణాకర్, ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భవనాల అధికారులు ఇలా చేస్తే ఎలా..? : నీలకంఠప్ప



**ఆదోని రూరల్, జూన్ 8, ప్రభాతవార్త :** పట్టణంలోని శంకర్‌నగర్, పంజరపోలు దగ్గర కల్వర్టు వద్ద ఉన్న కాలనీకి వెళ్లే దారిని ఇరువైపులా భద్రత గోడలు నిర్మించకుండ పైపైన గరసు మట్టి వేసి వదిలేసి అపాయకర స్థితిలో వదిలేశారని రోడ్డు భవనాల అధికారులు ఇలా చేస్తే ఎలా..అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ నీలకంఠప్ప, పట్టణ కార్యనిర్వహణ అధ్యక్షులు దిలీప్‌దోకాలు ఆరోపించారు. గురువారం పట్టణంలోని పై కాలనీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజరపోల్ వద్దనున్న మురికి కాలువ దగ్గర లేబర్ కాలనీకి వెళ్లే రోడు అభద్రతంగా ఉందన్నారు. అటువైపుగా హైస్కూల్‌కి వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోడ్డు క్రాస్ చేసి వెళ్లాలంటే భయపడుతున్నారన్నారు. రాత్రిలో రోడ్డు సరిగా కనబడకుండ కాలువలో పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది ఇలాగే వదిలేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఉన్నాయన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత వచ్చి హడావుడిగా చర్యలు చేసే కన్న ముందస్తుగానే కల్వర్టుకి పక్కన ఉన్న రోడ్డుకి ప్రహరీగోడ నిర్మించి కాలనీవాసులకు ఉపయోగకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు భవనాల అధికారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని లేనిపక్షంలో రోడ్డు భవనాల కార్యాలయాన్ని కాలనీ ప్రజలచే ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, మద్దిలేటి, మాణిక్యరాజు, సుబ్బారెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## మేధో వికాసానికి చదరంగం దోహదం చేస్తుంది

**- చదరంగం క్రీడను పాఠ్యాంశంగా చేర్చాల్సిన ఆవశ్యకత ఉంది**

**- ఎంపి పోచా బ్రహ్మనందరెడ్డి**



**నంద్యాల టెక్కె, జూన్ 08, ప్రభాతవార్త:** మేధో వికాసానికి చదరంగం ఎంతో దోహదం చేస్తుందని ఎంపి పోచా బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో గురువారం రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు నంద్యాలలో ప్రారంభమయ్యాయి. జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డా.రవికృష్ణ అధ్యక్షతన రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన అండర్-19 ఫిడే ర్యాంకింగ్ రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ పోటీలను నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మనందరెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి, ఆంధ్ర చెస్ సంఘం అధ్యక్షులు కేవీవీ.శర్మలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపి పోచా బ్రహ్మనందరెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందని ముఖ్యంగా చదరంగం వంటి పోటీలు మెదడుకు పదును పెడుతుందని అన్నారు. చదరంగం క్రీడను పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ముఖ్యఅతిథులు మాట్లాడుతూ జిల్లా చెస్ సంఘం ఏర్పడిన తర్వాత మొదటిసారి రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈపోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఏపీ తరపున జాతీయస్థాయి చెస్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని నాలుగురోజులు ఈపోటీలు జరుగుతాయని ఆదివారం సాయంత్రం ముగింపు ఉత్సవంలో క్రీడాకారులకు పతకాలు, ట్రోఫీలు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాదేశిక అధికారి నరసింహరాజు, చెస్ సంఘం సభ్యులు రామసుబ్బారెడ్డి, డా.అనిల్‌కుమార్, చంద్రమోహన్, కూరా ప్రసాద్, రత్నకుమార్, సుధాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు సోమశేఖర్‌రెడ్డి, కర్నూలు చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గోవింద జీయర్, శేషిరెడ్డి, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పా చేతులమీదుగా వాలంటరీలకు సేవరత్న పురస్కారం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్08, ప్రభాతవార్త :** శ్రీశైలం మండలంలో నాల్గు గ్రామ సచివాలయాల్లో పరిదిలో పనిచేస్తున్న గ్రామ వాలంటరీలకు గురువారంనాడు శ్రీశైలంలోని మల్లికార్జున కల్యాణ మండపంలో శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సేవా రత్న పురస్కరాలను అందజేసారు. వీరిలో సచివాలయం ఒకటిలో పాణ్యం రవితేజ, సచివాలయం రెండులో డి.సబిరా, సచివాలయం మూడులో ఎస్.కె.సిరాతున్, నాల్గవ సచివాలయంలో సుకన్య అను నలుగురు వాలంటరీలకు సేవరత్న పురస్కరంను అందజేసి వారిని దుశాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమావేశంలో మాట్లడుతూ ప్రభుత్వంకు, ప్రజలకు మధ్యవారదులుగా పనిచేసి, ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలన్నింటిని అందరికి అందే విధంగా పనిచేస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా సేవారత్నాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా సేవా భావంతో మంచి పనులను ముందుకు తీసుకోని పోయే విధంగా చేయాలని వ్యాక్యనించారు. తమవంతు కర్తవ్యంగా భావించి పనిచేసే వారికి తప్పకుండా అండగా ఉంటామని పేర్కన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపిడిఓ మొహన్‌కుమార్, శ్రీశైలం మండలం నాయకులు భరత్‌రెడ్డి, రజాక్ తదితరులు పాల్గోన్నారు.

## బనగానపల్లె గుత్తేదారు కిడ్నాప్ - కేసు నమోదు

**బేతంచెర్ల, జూన్8, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన వినాయకరెడ్డి అనే గుత్తేదారుడిని గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 5వ తేదిన కిడ్నాప్ చేశారని తండ్రి నాగిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపారు. ఈనెల 5వ తేది వినాయకరెడ్డి తన కుమారుడు భరత్‌రెడ్డితో కలిసి కర్నూలుకు వాహనంలో బయలుదేరి వెలుతుండగా బేతంచెర్ల మండల పరిధిలోని సీతారామాపురం మెట్ట సమీపంలో గుర్తు తెలియని దుండగులు వినాయకరెడ్డి, భరత్‌రెడ్డిలతోపాటు డ్రైవర్ సాయినాథరెడ్డిని కిడ్నాప్ చేసి రూ.10కోట్లు డిమాండ్ చేశారని అందులో రూ.4కోట్లను కిడ్నాపర్లకు చెల్లించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.